
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17 వ వసంతంలోకి
సోమవారం 5 ఫిబ్రవరి 2024



మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

- కాంగ్రెస్ మోసపూరిత హామీలపై ప్రజలు ఆలోచనలో పడ్డారు..
- ప్రభుత్వం లేదని చింతించొద్దు.. ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తాం..
- 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి దౌర్జన్యాలను చూడలేము..
- అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే ప్రతిపక్షాలపై దౌర్జన్యకాండ..
- నియోజకవర్గం నుండి ఎంపీ టికెట్ కేటాయించండి
- బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు..



# మెదక్ గడ్డపై ఎగిరేది... గులాబీ జెండానే



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంటు స్థానం నుండి గులాబీ జెండా రెపరెపలాడబోతోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు. ఆదివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన.. బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ సన్నాహక సమావేశానికి మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తన్నీరు హరీష్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సత్యనారాయణ, మదన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

వివరాలు 2లో

## బిజెపి కార్యకర్తల సమావేశం

తెలంగాణలో 17 పార్లమెంటు స్థానాలు గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికులుగా పని చేయాలి
ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు



వివరాలు 5లో

## మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం

-పాల్గొన్న సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు



వివరాలు 5లో

## అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

: సిపి అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లాలో ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనదారులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ రాయితీ ప్రకటించడం జరిగిందని సిపి అనురాధ ఆదివారం రోజున పత్రికా ప్రకటన లో తెలిపారు.ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు ఈ నెల 15 లోపు సద్వినియోగం చేసుకోవాలని.సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ చాలన్ డబ్బులు పెండింగ్ ఉన్న వాహనదారులు ఆన్ లైన్ ద్వారానే పెండింగ్ చలాన్ డబ్బులు చెల్లించాలని అన్నారు. ఈ చాలన్ సిస్టమ్ ద్వారా అన్ని పెండింగ్ చలన్ లు చెల్లించాలని, ఆన్లైన్ అనగా ఫోన్ పే - పే టీం ఏం - గూగుల్ పే వంటి సేవలు ఉపయోగించుకోవచ్చు.లేదా మీ సేవ ఈ సేవ లో చెలించవచ్చునని తెలిపారు. ద్విచక్ర వాహనలకు 80% శాతం రాయితీ, ఆర్టీసీ బస్సులు ఆటోలకు, తోపుదు బండ్లపై 90% శాతం రాయితీ, నాలుగు చక్రాల వాహనాలకు, లారీలకు, భారీ వాహనాలకు 60% శాతం రాయితీ, చెల్లింపులు అన్ని ఆన్ లైన్ ద్వారా చేసుకోవాలని అన్నారు. echallan.tspolice.gov.in తెలంగాణ ఈ చాలన్ వెబ్ సైట్ లో పూర్తి వివరాలు తెలుసుకోవచ్చునని చెప్పారు. 15 తారీకు తర్వాత జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఈ చాలన్ పెండింగ్ వాహనదారులను గుర్తించి పెండింగ్ ఉన్న మొత్తం డబ్బులను కట్టించడం జరుగుతుందని ప్రకటనలో తెలిపారు.

# అక్రమంగా.. మట్టి రవాణా..!

- ఫిర్యాదు చేసిందందుకు రిపోర్టర్ ఇంటికి దాడికి ప్రయత్నం.
- అధికారుల అండ చూసుకుని రెచ్చి పోతున్నా టిప్పర్ యజమానులు.



వివరాలు 2లో

సూర్య

సోమవారం 5 ఫిబ్రవరి 2024

# మెదక్ గడ్డపై ఎగిరేది... గులాబీ జెండానే





మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.అనంతరం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదం, పటాన్చెరు నియోజకవర్గ ప్రజల నమ్మకం, పార్టీ కార్యకర్తల కృషితో హ్యాట్రిక్ విజయాన్ని సాధించడం జరిగిందని తెలిపారు.చేసిన పనిని చెప్పుకోవడంలో కొద్దిగా విఫలం అయ్యామని, మోసపూరిత హామీలు గుప్పించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు మారడం సహజమని, అధికారంలో ఉన్న పార్టీ ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు దిగడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిదని అన్నారు. ప్రజలు అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలే తప్ప, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తే ప్రజలు ఇంటికి పంపించడం ఖాయమని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యులని, ఎటువంటి కష్టం వచ్చినా 24 గంటలు అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉంటామని తెలిపారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికల ముందు సెమీఫైనల్స్ లాంటివని తెలిపారు. సమిష్టిగా పని చేస్తే సాధించలేనిది ఏమీ లేదని అన్నారు. మెదక్ పార్లమెంటు స్థానం నుండి పటాన్చెరు నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు గాలి అనిల్ కుమార్, భూపాల్ రెడ్డి ల పేర్లను పరిశీలించాలని ఆయన అధిష్టానానికి విన్నవించారు. ఎవరికి టికెట్ కేటాయించిన భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో అటవీ సంస్థ మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## జాతీయ అవార్డుకు ఎంపికైన పాతూర్ ఉపాధ్యాయుడు




గజ్వేల్, మేజర్ న్యూస్; మర్కుక్ మండలం పాతూర్ ఎంపీయూపీఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు కూరాకుల శ్రీనివాస్ డాక్టర్ ఎస్. రాధా కృష్ణ బెస్ట్ టీచర్ నేషనల్ అవార్డు - 2024 సంవత్సరమునకు గాను ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీవారు ప్రకటించారు. ఈ సందర్భంగా అవార్డు సెలక్షన్ కమిటి నేషనల్ ఛైర్మన్ మరియు బీ.ఎస్.ఏ. జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్ లోని బహుజన సాహిత్య అకాడమి జాతీయ కార్యాలయములో అందజేశారు. ఈ సంధర్భంగా నల్లా రాధాకృష్ణ మట్లాడుతూ... ఎస్.సి., ఎస్.టి., బి.సి. - మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి వారు ప్రతి ఏట ప్రజా ఉద్యమకారులకు, సంఘసేవకులకు, రచయితలకు, కవులకు మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేయనున్నట్లు వారు తెలియజేశారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 11వ తేదిన ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 7వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా డాక్టర్.ఎస్. రాధాకృష్ణ బెస్ట్ టిచర్ నేషనల్ అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు. సౌత్ ఇండియాలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, కేరళ మరియు పుదిచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగెట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరవుతారన్నారు. ఈ అవార్డ్ లెటర్ అందజేసిన వారిలో బీ.ఎస్.ఏ. జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం. గౌతమ్, రాష్ట్ర కో-ఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు అవార్డు సెలక్షన్ కమిటి మెంబర్ రాపెల్లి సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తాజ్ మహల్ పాన్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని రాజీవ్ చౌక్ చౌరస్తాలో నారాయణఖేడ్ పట్టణానికి చెందిన జబ్బర్ జావిద్ తాజ్ మహల్ పాన్ షాప్ ను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ.సంజీవరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ.చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది వారికి శాలువా కప్పి సన్మానించిన జబ్బర్ జావిద్ ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భోజిరెడ్డి పట్టణ మైనారిటీ నాయకులు తాహిర్ సుబ్బిద్ మసీద్ జైపాల్ రెడ్డి సర్దార్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విలేకరి ఇంటిపై దాడికి యత్నించిన టిప్పర్ యజమానులు

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ అనుమతులు లేకుండా చాటు మార్గాన మట్టి తరలింపు... ఆపై ఫిర్యాదు చేసినందుకు రిపోర్టర్ ఇంటి వెళ్లి టిప్పర్ యజమాల బెదిరుంపులకు పాల్పడిన సంఘటన ఆదివారం రోజున జిల్లా పరిధిలోని దుబ్బాక నియోజకవర్గంలో పలు మండలాల్లో మైనింగ్ మాఫియా రెచ్చిపోతుండగా అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరించడం గమనార్హం. దుబ్బాక మండలం దుంపలపల్లి గ్రామ శివారు నుండి మిరుదొడ్డి గ్రామానికి టిప్పర్ లలో మట్టి రవాణా చేశారు. టిప్పర్ వాహనదారులు మిరుదొడ్డి మండల కేంద్రంలో అడ్డదారుల్లో వెళ్తూ ప్రయాణికులను ఇబ్బందికి గురి చేశారు. ఓ టిప్పర్ రాంగ్ రూట్లో వెళ్తూ త్రుటిలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు ప్రాణాల నుండి తప్పించుకున్నారు. కొద్దిసేపు డ్రైవర్ కి, వాహనదారులకు వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం వారు ఓ రిపోర్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో దుబ్బాక మండల తాసిల్దార్ కి ఫోన్ చేసి మట్టి తరలింపునకు అనుమతులు ఉన్నాయా అని అడగ్గా, మేము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదంటూ మట్టి తవ్వుతున్న స్థలానికి అధికారులను పంపించడంతో వారు పనులు ఆపారని, ఆగ్రహంతో మిరుదొడ్డి మండల దిశ రిపోర్టర్ ఇంటికి వెళ్లి టిప్పర్ యజమానులు మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామనికి చెందిన నర్సింహారెడ్డి తో పాటు, మరో నాలుగు టిప్పర్ యజమానులు ఇంకో నలుగురు వ్యక్తులు దాడికి ప్రయత్నీచారు. మా పనులకు ఆటంకం కలిగించావంటూ, దూషిస్తూ బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో సదర్ రిపోర్టర్ మిరుదొడ్డి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడం జరిగింది. రిపోర్టర్ ఇంటికి వెళ్లి టిప్పర్ యజమానులు రెచ్చిపోయి బెదిరింపులకు పాల్పడుతున్నారంటే వారికి అధికారుల, ప్రజా ప్రతినిధుల అండదండలు ఎంతగా ఉన్నాయో దీన్ని బట్టి అర్థమవుతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అక్రమాలకు పాల్పడుతూ విలేకరి ఇంటిపై దాడికి ప్రయత్నించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని బాధితుడు ఆరోపించారు.

# అక్రమంగా మట్టి రవాణా..!

▶▶ ఫిర్యాదు చేసిందందుకు రిపోర్టర్ ఇంటికి దాడికి ప్రయత్నం. ▶▶ అధికారుల అండ చూసుకుని రెచ్చి పోతున్నా టిప్పర్ యజమానులు.

మొదటిపేజీ తరువాయి...

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్/మిర్ దొడ్డి : అనుమతులు లేకుండా చాటు మార్గాన మట్టి తరలింపు. ఆపై ఫిర్యాదు చేసినందుకు రిపోర్టర్ ఇంటి వెళ్లి టిప్పర్ యజమాల బెదిరుంపులు. దుబ్బాక నియోజకవర్గంలో పలు మండలాల్లో మైనింగ్ మాఫియా రెచ్చిపోతుండగా అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరించడం గమనార్హం. శనివారం ఉదయం నుండి సాయంత్రం 6 గంటల వరకు దుబ్బాక మండలం దుంపలపల్లి గ్రామ చివారు నుండి మిరుదొడ్డి గ్రామానికి టిప్పర్ లలో మట్టి రవాణా చేశారు. టిప్పర్ వాహనదారులు మిరుదొడ్డి మండల కేంద్రంలో అడ్డదారుల్లో వెళ్తూ ప్రయాణికులను ఇబ్బందికి గురి చేశారు. ఓ టిప్పర్ రాంగ్ రూట్లో వెళ్తూ త్రుటిలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు ప్రాణాల నుండి తప్పించుకున్నారు. కొద్దిసేపు డ్రైవర్ కి వాహనదారులకు వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం వారు ఓ రిపోర్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో దుబ్బాక మండల తాసిల్దార్ కి ఫోన్ చేసి మట్టి తరలింపునకు అనుమతులు ఉన్నాయా అని అడగ్గా, మేము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదంటూ మట్టి తవ్వుతున్న స్థలానికి అధికారులను పంపించడంతో వారు పనులు ఆపారని, ఆగ్రహంతో ఆదివారం ఉదయం ఫిర్యాదు చేసిన మిరుదొడ్డి దిశ రిపోర్టర్ ఇంటికి టిప్పర్ యజమానులు వెళ్లి మా పనులకు ఆటంకం కలిగించావంటూ, దూషిస్తూ బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో సదర్ రిపోర్టర్ మిరుదొడ్డి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడం జరిగింది. ఓ రిపోర్టర్ ఇంటికి వెళ్లి టిప్పర్ యజమానులు రెచ్చిపోయి బెదిరింపులకు పాల్పడుతున్నారంటే వారికి అధికారుల, ప్రజా ప్రతినిధుల అండదండలు ఎంతగా ఉన్నాయో దీన్ని బట్టి అర్థమవుతుంది.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

## -మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు





కాప్రా, మేజర్‌న్యూస్ : కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు అన్నారు.ఆదివారం మల్లాపూర్ వివిఎన్ఆర్ హాల్లో ఏర్పాటు చేసిన ఉప్పల్ నియోజకవర్గ విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు.మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అని అన్నారు. ఉప్పల్ శాసన సభ్యులు గా బండారి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించిన ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు ఆయన కృ్ఎతజ్ఞతలు తెలియజేశారు.కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చిన తమ పార్టీ అండగా వుంటుంది అని ఆయన వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎంబిసి ఛైర్మెన్ తాదురి శ్రీనివాస్, మాజీ కార్పొరేషన్ ఛైర్మెన్ రావుల శ్రీధర్ రెడ్డి ,పార్టీ రాష్ట్ర నాయకులు సోమశేఖర్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి ,భద్రారెడ్డి కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, ప్రధాన కార్యదర్శులు, ఉద్యమకారులు ,మహిళలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# కుల గణనపై దేశవ్యాప్త ఉద్యమం ఉధృతం చేస్తాం

## - ఢిల్లీలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన - బిజెపి ప్రభుత్వంపై నిప్పులు చేరిన ఆళ్ళ రామకృష్ణ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కుల గణన పై సుప్రీంకోర్టులో బిజెపి ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఢిల్లీలోని ఆంధ్ర, తెలంగాణ భవనం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ నాయకులు జాతీయ ఓబిసియకుల పరిరక్షణ ఫోరం అధ్యక్షుడు ఆళ్ళ రామకృ్ఎష్ణ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆళ్ల రామకృ్ఎష్ణ మాట్లాడుతూ... సుప్రీంకోర్టులో కుల గణన అంశంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో తాను కేసు వేశానని అన్నారు. ఈ కేసు తీర్పు బీసీలకు అనుకూలంగా దేశంలో సామాజిక న్యాయం జరిగే విధంగా రాబోతున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. కుల గణనకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోపోతే, దేశవ్యాప్తంగా ఉద్యమం ఉధృ్ఎతం చేస్తామని తెలియజేశారు. మోడీ ప్రభుత్వం భారతదేశం లో కుల గణన సాధ్యం కాదని తాను వేసిన కేసులో సుప్రీంకోర్టు లో అఫిడవిట్ దాఖలు చేసారనీ అన్నారు.కానీ కుల గణన చేసి రిజర్వేషన్లు పెంచడం సాధ్యమవుతుందని బీహార్లో నితీష్ ,తేజస్వి యాదవ్ ప్రభుత్వం నిరూపించాయ అన్నారు. ప్రఖ్యాత సుప్రీంకోర్టు న్యాయవాది కేవిస్ చౌహాన్ సుప్రీంకోర్టు కు తమ తరుపున విచారణకు హాజరుకానున్నారనీ పేర్కొన్నారు. సామాజిక న్యాయానికి అడ్డంకులు సృ్ఎష్టించకూడదని బీసీలకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు కిరణ్ కుమార్, కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన కమిటీ జాతీయ అధ్యక్షుడు జ్రిపోతుల పరశురాం, ఆంధ్రప్రదేశ్ జేఎన్యూ విద్యార్థి నాయకుడు సంపత్ ,దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ్‌నేత ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన

**పాల్గొని పరీక్షలు చేయించుకున్న సి.ఐ రవికుమార్, కాలనీల వాసులు**

**సామాజిక కార్యకర్త విజయ్‌నేత సేవలను కొనియాడిన వక్తలు**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసామాజిక కార్యకర్త, తెలుగుదేశం పార్టీ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో ఆదివారం ఆర్ఎస్ఎస్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాప్‌కు విశేష స్పందన లభించింది. కాలనీల వాసులు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ రకాల పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమానికి వనస్థలిపురం సి.ఐ. రవికుమార్ ముఖ్య అతిధిగా హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మంచి సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ముఖ్యంగా యువత ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆరోగ్య సమాజ నిర్మాణం కోసం ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిదులు దుబాయ్ రాజు, వెంకటేశ్వర్‌రావు, దనలక్ష్మి, రెడి టు సర్వ్ ఫౌండేషన్ చైర్మన్ శంకర్, నాయకులు బసవరాజు శ్రీనివాస్, అశోక్‌గౌడ్, తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ సంపత్‌రెడ్డి, సంజయ్, చైతన్యపురి అద్యక్షులుజలందర్‌రెడ్డి, ఎన్జీఓస్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, పెద్దలు సుబ్బారావులు హాజరై సమాజ హితం కోరుతు గద్దె విజయ్ నేత నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. యశోద ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం సందర్భంగా గద్దె విజయ్‌నేత మాట్లాడుతూ సమాజ హితం కోరుతు సామాజిక కార్యకర్తగా తన మిత్ర బృందంతో కలిసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాలనీల వాసుల సౌకర్యార్థం నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా విజయ్‌నేత కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీవి చౌదరి, కషబ్, బాలరాజ్, భాను, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ' ఏ ఎండకా గొడుగు' నవల ఆవిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : రచయిత బాలగంగాధరయ్య రచించిన 'ఏ ఎండకా గొడుగు ' నవల ఆవిష్కరణ తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగింది.రసమయి సంస్థ ఆధ్వర్యంలో ప్రొ.ముదిగొండ శివప్రసాద్ రచించిన 'అమృతోదయం' నవల ఆవిష్కరణలో జరిగింది. తమిళనాడు పూర్వ పీఎస్ రామమోహనరావు,డా.మేడసాని మోహన్,డా.ఈమని శివనాగిరెడ్డి, డా.రవిశంకర్,ఎం.నరసింహప్ప, ఆశాలత, డా.ఎంకేరాము,కే.నరసింహరావు ,పద్యనటుడు జంగయ్యగౌడ్ అతిథులుగా హాజరయ్యారు. వీరంతా బాలగంగాధర య్య రచించిన నవలను ప్రశంసించారు.బాలగంగాధరయ్య మాట్లాడుతూ హిందువుగా పుట్టిన ఓ వ్యక్తి పాతబస్తీలో ముస్లీంగా పెరిగి,నిజం తెలియడంతో అక్కడ నుండి వెళ్ళిపోయి క్రిస్టియన్‌గా మతప్రచారకునిగా మారతాడని, రాజకీయనాయకునిగా అవతారం ఎత్తి ,అదీ కుదరక మళ్ళీ హిందువుగా తన గూటికి వచ్చేస్తాడని అన్నారు.ఈ ప్రస్థానంలో మూడు మతాలలోని మంచి,చెడులపై విశ్లేషణ జరుగుతుందని,మనిషి తన స్వార్థం కోసం ఏ ఎండకా గొడుగు పట్టే వైఖరిని ఈ నవలలో విమర్శించడం జరిగిందని ర చయిత బాలగంగాధరయ్య పేర్కొన్నారు.



బీఆర్ఎస్ పార్టీ ఆదివారం ఉప్పల్ నియోజక వర్గ విజయోత్సవంలో సభలో కేటీఆర్ కు చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవీ యాదవ్ వుష్ప గుచ్ఛం అందజేశారు.

# ఉచిత ఉపనయనాలు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : శ్రీవాగ్దేవి సంస్కృత భారతి శైవమహాపీఠం జంటనగరాల శాఖ ఆధ్వర్యంలో బ్రాహ్మణులకు సామూహికంగా ఉపనయనం కార్యక్రమం ఈనెల 11న దీప్‌దయాళ్‌నగర్‌లోని విజయ వినాయక దేవాలయంలో జరుగనుంది.ఫిబ్రవరి 6లోపు వివరాలకోసం శివశ్రీ నిర్మలసంధ్య, అంబికానందశర్మ ఓ ప్రకటనలో తెలిపారు.99 486 434 94 నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

## బిజెపిలో చేరిన ప్రముఖ వ్యాపారవేత్త సుధాకర్ గాందే



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రముఖ వ్యాపారవేత్త సుధాకర్ గాందే బీజేపీలో చేరారు. ఆదివారం ఢిల్లీ లోనీ బిజెపి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలోకి సాద రంగా ఆహ్వానించి కమలం కండువా కప్పారు.తెలంగాణలో అత్యంత ప్రభావవంతమైన అతి కొద్ది మంది వ్యక్తులలో సుధాకర్ గాంధీ ఒకడని కొనియాడారు. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృ్ఎషి చేసిన సుధాకర్ పార్టీలో చేరినందుకు సంతోషంగా ఉందని బీజేపీ ప్రముఖులు పేర్కొన్నారు. పార్టీ అభివృ్ఎద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా కష్టపడతానని ఈ సందర్భంగా సుధాకర్ గాందే వెల్లడించారు.

## నేడే భారతీయ కిసాన్ సంఘ్ సభ్యత్వ నమోదు చేయడం జరుగుతుందని...

**: సేంద్రియ వ్యవసాయ జిల్లా కన్వీనర్ సత్తు రాజిరెడ్డి..**



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: నేడేభారతీయ కిసాన్ సంఘ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రైతులు విజయవంతం చేయాలని సేంద్రియ వ్యవసాయ జిల్లా కన్వీనర్ సత్తు రాజిరెడ్డి కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 5న ఉదయం 11 గంటలకు మిడిదొడ్డి మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మండపంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి, జిల్లా నాయకులు హాజరు కావడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం పాల ఉత్పత్తి దారులకు లీటర్ కు 4 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పటికి ఎవ్వరికి ఇచ్చిన దాఖలలులేవు వడగల్ల వర్షంతో నష్ట పరిహారం చెల్లిస్తామని చెప్పిన మాట మారిందన్నారు దీనిపై పై అధికారులకు వినతి పత్రాలు అందజేశమని దీనిపై ఇప్పటివరకు ఏలాంటి స్పందన లేదని అవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సమస్యలపై లోవొల్టేజి ఉన్న కొన్ని ప్రాంతాలలో ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాట్లు పూర్తి చేయాలని వ్యసాయ మార్కెట్ లో 40కిలోలకు 2.5కిలోలు ధాన్యాన్ని కట్టు చేసి కొనుగోలు చేస్తున్నారని అధికారులను అడిగిన స్పందన లేదని వాపోయారు. ఈ సమస్యపై రైతులు ఏకము ఐయి అంటేనే రౌతు పండించిన పంటకు లాభ సాటి ధర చదించే వరకు భారతీయ కిసాన్ సంఘ్ అధ్వర్యంలో ఉద్యమం కొననాసగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతుల అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అంగన్వాడి కేంద్రంలో అన్న ప్రాసన్న



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని ఏడవ అంగన్వాడి కేంద్రం లో శనివారం చిన్నారులకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. అలాగే పిల్లల బరువు, కొలతలు ,పోషకాహారం గురించి పిల్లల తల్లిదండ్రులను పోషకాహారం గురించి అవగాహన, ఏడవ అంగన్వాడి ఇందిర తెలిపారు.

## దేవాలయం ఆవరణను పరిశీలించిన ఆడిషనల్ డిసిపి మల్లారెడ్డి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మూడవ ఆదివారం సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగినదని అడిషనల్ డిసిపి మల్లారెడ్డి అన్నారు. పార్కింగ్ ప్రదేశాలను, శీఘ్ర దర్శనం, వీఐపీ దర్శనం, సాధారణ దర్శన ప్రదేశాలను, టెంపుల్ ఆవరణను పరిశీలించారు. అధికారులకు, సిబ్బందికి, కమ్యూనికేషన్స్ సెట్ ద్వారా బందోబస్తు పర్యవేక్షణ చేస్తూ సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, మరియు సీసీ కెమెరాల ద్వారా కొమరవెల్లి పోలీస్ స్టేషన్ లో నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ కంట్రోల్ రూమ్ ను సంప్రదించాలని సూచించారు. దర్శనానికి వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటిస్తూ మల్లికార్జున స్వామిని ప్రశాంతంగా దర్శించుకుని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసిపి సతీష్, ఎస్బి ఏసిపి రవీందర్ రాజు, ట్రాఫిక్ ఏసిపి ప్రసన్న కుమార్ చేర్యాల సీఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు, పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహిస్తున్నారు..

## ఔరంగానగర్ గ్రామ పంచాయతీ పాలకవర్గానికి గణ సన్మానం




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని ఔరంగానగర్ గ్రామంలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పదవీ కాలం ముగిసిన సంధర్భంగా ఆదివారం నాడు ఔరంగానగర్ గ్రామ సర్పంచ్ దండు నాగర్జున మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు గ్రామ ప్రజలు ఘనంగా పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేయడంలో ఐదు సంవత్సరాల పాటు ప్రతి ఒక్కరు సహకారం మరువలేని ఈ సందర్భంగా తనకు అన్ని విధాలుగా సహకరించిన గ్రామ ప్రజలకు వార్డు సభ్యులకు ఉప సర్పంచ్ కు మరియు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు ఈయొక్క కార్యక్రమం లో సర్పంచ్ దండు నాగార్జున ఉప సర్పంచ్ మొగులమ్మ వార్డ్ మెంబర్స్ సంగమేశ్వర్ మల్లయ్య యువరాజు నాగరాజు విరమ్మ హాసిన బేగం సత్యవనీ పంచాయతీ పంచాయతీ కార్యదర్శి సుప్రియ అంగన్వాడీ టీచర్ శాంతమ్మ మాజీ సర్పంచ్ హాలిమోదిన్ హస్నాబాద్ సర్పంచ్ హన్మంత్ గ్రామ పెద్దలు అంజయ్య సార్ రాజు పటేల్ వీరుపటేల్ యాదగిరి ఈశ్వరయ్య పటేల్ నాగేశ్వర్ సుధాకర్ రాజు మాలయ్య యేసయ్య శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## అద్వానీకి భారతరత్న పురస్కారం ప్రకటించడం పట్ల మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ హర్షం




పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు.. భారతదేశ మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రకటించడం పట్ల పెద్ద శంకరంపేట మండలం బిజెపి అధ్యక్షులు కోణం విఠల్ హర్షం వ్యక్తం చేశారు.. ఆదివారం పెద్ద శంకరం పేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.. లాల్ కృష్ణ అద్వానీ భారతీయ జనతా పార్టీ పటిష్టతకు ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు.. అయోధ్యలో రామాలయం నిర్మించాలని దేశవ్యాప్తంగా రథయాత్ర చేపట్టారని వివరించారు.. రామ జన్మభూమి ఉద్యమానికి రాజకీయ రూపును తీసుకొచ్చాడని .. ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు.. బిజెపిని రెండు సీట్ల నుంచి అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత కూడా ఆయనకే చెందుతుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బండల శ్రావణ్ కుమార్.. మంగలి కృష్ణ.. బుగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆపన్నహస్త మిత్ర బృందం 84వ సహాయం

గజ్వేల్, మేజర్ న్యూస్; గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామానికి చెందిన సిద్దాల శివ కుమార్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. వారి కుటుంభానిది చాలా బీద పరిస్తితి ఆస్తి పాస్తులు కూడా లేవు. ఇతనికి భార్య ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు. ఉండడానికి ఇల్లు కూడా లేదు. విషయం తెలుసుకున్న ఆపన్నహస్త మిత్ర బృందం గజ్వేల్ వారు ఆదివారం వారి కుటుంబానికి 84వ ఆర్థిక సహాయ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వీరికి భరోసాగా 15000 రూపాయల నగదు , 5000 రూపాయల కిరణం సరుకులు, మొత్తంగా ఒక 20000 రూపాయల వరకు ఆర్థికంగా సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాశికంటి బాలచంద్రం , ప్రధాన కార్యదర్శి కటుకం శ్రీనివాస్ , కోషాధి కారి కొల్లూరి శ్యామ్ ప్రసాద్ , ఉపాధ్యక్షులు మంగలి సాయి , సభ్యులు , కొలిచెలిమే స్వామి , సత్యనారాయణ , కృష్ణ , శ్రీకాంత్ , గిరిబాబు , అరవింద్ , గణేష్ , రఘు, మల్లికార్జున్ , రమేష్, రాజేశం, బాల్నర్సు , కనకయ్య మరియు కుటుంబ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.



## నేడు ప్రజావాణి కార్యక్రమం అధికారులు విధిగా హాజరు కావాలి

**: జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి**



సంగారెడ్డి సూర్య మెజర్ న్యూస్ : సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 5న ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నాం ఒంటి గంట వరకు జిల్లా స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారని చెప్పారు. ప్రజల నుంచి నేరుగా వినతి పత్రాలు స్వీకరించి పరిష్కరిస్తారని వివరించారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కార్మిక సంక్షేమమే బి.ఎం.ఎస్ లక్ష్యం..!

**బి.ఎం.ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట నరసింహారెడ్డి.**



పటాన్ చెరు రూరల్,మేజర్ న్యూస్.; కార్మిక సంక్షేమమే లక్ష్యంగా బి.ఎం.ఎస్ యూనియన్ ముందుకు సాగుతోందని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తోట నరసింహారెడ్డి అన్నారు.ఈ నెల 17,18 తేదీల్లో గోదావరిఖనిలో నిర్వహించనున్న మహాసభల గోడపత్రికను జిల్లా కార్యాలయంలో ఆ సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ ను ఆహ్వానించినట్లు తెలిపారు.రాష్ట్రంలో సంఘటిత,అసంఘటిత రంగాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి పరిష్కారం కోసం ప్రణాళికలు రచిస్తామని అన్నారు.బి.ఎం.ఎస్ యూనియన్ రాజకీయాలకు దూరంగా ఉంటూ,కార్మిక సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు.ఈ నెల 16న కమ్యూనిస్టు యూనియన్లు తలపెట్టిన బందును పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.ఇది పూర్తిగా రాజకీయంతో కూడిన స్వలాభం కోసం చేస్తున్న బంధుగా అభివర్ణించారు. అంతేకాకుండా సొంత ఆస్తులు సమకూర్చుకోవడం కోసం చేస్తున్న బంధు తప్ప కార్మిక సంక్షేమం కోసం కాదని విమర్శించారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ రాజకీయ పార్టీ పక్కన చేరి నీచ రాజకీయాలు చేస్తున్నట్లు ఆరోపించారు. రాష్ట్రంలోని కార్మికుల సమస్యలు బి.ఎం.ఎస్ తోనే పరిష్కారం అవుతాయని అన్నారు. ఈనెల 17,18 న గోదావరిఖనిలో జరిగే మహాసభలకు జిల్లా నుండి సుమారు 300 మంది ముఖ్య కార్యకర్తలు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఎం.ఎస్ జిల్లా నాయకులు ప్రదీప్ కుమార్,శ్రవణ్ కుమార్, రవీందర్ రెడ్డి, కాశీనాథ్, ఆంజనేయులు, లక్ష్మణ్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మనోరహాబాద్‌లో బిజెపి కార్యకర్తల సమావేశం

**తెలంగాణలో 17 పార్లమెంటు స్థానాలు గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికులుగా పని చేయాలి**

**ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు**



తూప్రాన్: మేజర్ న్యూస్ : మనోహరాబాద్ మండలం కేంద్రంలోని ఆదివారం ఫంక్షన్ హాల్ లో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు, హరిబాబు పాల్గొన్నారు. ముందుగా రాష్ట్ర నాయకులు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ దేశ చరిత్రలో గత పది సంవత్సరాలుగా ఎనలేని కీర్తి ప్రతిష్టలను పొందుతూ భారతదేశాన్ని ప్రపంచంలో అత్యున్నత స్థానంలో నిలబెట్టిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి దక్కుతుందని మరియు దేశ ప్రగతి వైపుకు నరేంద్ర మోడీ అడుగులు వేస్తున్నారని ఉత్తరప్రదేశ్ లో రామా మందిర నిర్మాణం మరియు అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్నదాని సందర్భంగా వారు పేర్కొన్నారు.




టిఆర్ఎస్ పార్టీ , కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ప్రజలను విపరీత పథకాలతో మభ్యపెట్టి ఓట్లు దండుకున్నారని గత ప్రభుత్వాలు అభివృద్ధి పనుల పేరిట ఇచ్చిన హామీలను అమలు చేసే యోచనలో లేదని వారి సందర్భంగా దుయ్యబట్టారు. తెలంగాణలోని ప్రతి నియోజకవర్గాలలో తెలంగాణలో 17 స్థానాలలో గెలుపొందే విధంగా కృషి చేయాలని ప్రతి పల్లె పల్లె గ్రామ గ్రామాన కంకణ బద్ధులై విస్తృతస్థాయిలో ప్రచారలను నిర్వహించాలని వారి సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఇన్చార్జిలు ప్రధాన కార్యదర్శులు బిజెపి శ్రేణులు కార్యకర్తలు భారీ సంఖ్యలో కలాకల్ సర్పంచ్ లు నత్తి మల్లేష్ , చంద్రశేఖర్ ఇతర గ్రామాల సర్పంచులు, తూప్రాన్ బిజెపి పట్టణ అధ్యక్షుడు మహేష్ గౌడ్, తాటి విట్టల్ , జానకి రాములు, సిద్ధిరాములు యాదవ్, జిల్లా నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సిరూర్ మంజీర నదిలో ఆదివారం గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యం అయ్యింది.గుర్తుతెలియని వ్యక్తులు శరీరానికి రగ్గు చుట్టి బండరాయి పెట్టి తాడుతో కట్టి మంజీర నదిలో పడేశారని, సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు, మహిళ వయసు 25-30సంవత్సరాల మధ్య ఉంటుందని, నైటీ ధరించి ఉందని పోలీస్ స్టేషన్ లలో మిస్సింగ్ కేసు నమోదు అయి ఉంటే, లేదా ఎవరైన గుర్తు పడితే రాయికోడ్ ఎస్సై -8712656770 సీఐ జహీరాబాద్ (రూరల్) -8712656732 ఈ నెంబర్ లను సంప్రదించాలని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

## 6న కాంగ్రెస్ మైనంపల్లి హనుమంతరావు

# సమావేశాన్ని విజయవంతం చేయాలి

**: సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ**



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని బొంద పెడదామని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. సిద్దిపేటలో ఆయన ఆదివారం రోజున విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 6న సిద్దిపేటలో టిపిసిసి తెలంగాణ ఇన్చార్జ్ దీపా దాస్ మున్షి మరియు మంత్రులు కాంగ్రెస్ పార్టీ నాయకుడు మైనపల్లి హనుమంతరావు పర్యటన ఉన్నందున కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కార్యకర్తలను కోరారు. మధ్యాహ్నం బిజేఆర్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వద్దనున్న అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తారని ముసాబాద్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుంచి 9వ వార్డులో పట్టణ అధ్యక్షులు అత్తూ ఇమామ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ రూరల్ పోలీస్ స్టేషన్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజ్ ముందు ఉన్న కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం భూమి పూజ కార్యక్రమం మరియు సమావేశం ఉంటుందని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసేందుకు పలు సూచనలు ఇస్తూ నాయకులు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజల అభీష్టం మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని అన్నారు. తెలంగాణ ప్రజలు పదేళ్లపాటు కేసీఆర్ కు అధికారం ఇస్తే అధికార దుర్వినియోగం చేశారని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసిన పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లారని సూచించారు. సిద్దిపేట నుండే బిఆర్ఎస్ పతనం పోయేలా ప్రారంభిద్దామని అన్నారు. నాయకులు కార్యకర్తలు అంతా కలిసి సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్క సతీష్ గౌడ్ కలిముద్దీన్ తిరుపతి రాజ్ నరేందర్ షాబుద్దీన్ హర్షద్ మున్నా వహాబ్ మెరుగు రాజు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపైన

# విమర్శలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

- రేవంత్ రెడ్డిని విమర్శిస్తే మెదక్ ఎంపీ సీటు వస్తదని కలలుకుంటున్నరు
- యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్



గజ్వేల్, మేజర్ న్యూస్; తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటై కేవలం రెండు నెలల కాల పరిమితిలోపే ప్రజా పాలన అందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన కాంగ్రెస్ ప్రభుత్వంపైన చౌకబారు విమర్శలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని యావత్ తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ బీఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. ఆదివారం గజ్వేల్ లో మీడియాతో మాట్లాడుతూ కేవలం తమ పార్టీ అధిష్టానాన్ని మెప్పించటానికి ఎంపీ సీటు గురించి మాత్రమే విమర్శిస్తున్నారని ఆరోపించారు. ఈరోజు ప్రజా పాలన అందిస్తున్న రేవంత్ రెడ్డిని విమర్శిస్తే ఎంపీ సీటు వస్తుందని ఒక బీఆర్ఎస్ నేత భ్రమ పడుతున్నాడని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గానీ పత్తిపక్షంలో ఉన్నప్పుడు గాని మహిళలను గౌరవించలేదని, మొదటి ఐదు సంవత్సరాలు మహిళా మంత్రులు లేకుండా పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారిక సాధించటానికి వారిని గౌరవించటానికి ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే దానిని ఓర్వలేక ఆటో డ్రైవర్ సోదరులను రెచ్చగొడుతున్న విధానాన్ని యావత్తు మహిళ లోకం గమనిస్తుందని మండిపడ్డారు. మీరు ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టి మీరు ముట్టడిస్తే మిమ్మల్ని గ్రామాలలో తీరుగనీయకుండా మహిళా మణులు మిమ్మల్ని ముట్టడిస్తారని హెచ్చరిస్తున్నామన్నారు. మీ స్వార్థ ప్రయోజనాలకు రాజకీయ కుట్రలు చేయకండని, అలా చేస్తే కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరని తగిన శాస్తి చెప్తారని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల బాలు, అందిపూర్ బాలా గౌడ్, దప్పు గణేష్, సమీర్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసికి ఒక లోక్సభ టికెట్ కేటాయించండి

**- మల్కాజ్గిరి లోకసభ నియోజకవర్గం నుండి పోటీకి దరఖాస్తు**

**- ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రానున్న లోక్స భ ఎన్నికల్లో ఐఎన్టియుసికి ఒక టికెట్ కేటా యిం చాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకు ఐఎన్టియుసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు ఐఎన్టియుసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా సేవలందిస్తున్న తనకు మల్కాజ్గిరి లోకసభ నియోజకవర్గం నుండి పోటీకి అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసారు. హైదరాబాద్, నాంపల్లి గాంధీ భవన్ లో ఆదివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్ ను కలసి తన దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.... గత అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్ల కేటాయింపులో ఐఎన్టియుసి నాయకుల సేవలను కాంగ్రెస్ అధిష్టానం విస్మరించిందని వాపో యారు. అందుకే వచ్చే లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘమైన ఐఎన్టియుసి కు ఒక టికెట్ కేటాయించాలని కోరారు. రాష్ట్రంలోని మొత్తం అన్ని లోక్సభ నియోజకవర్గాలలో ఐఎన్టియుసి బలంగా ఉందని, కాంగ్రెస్కు ఓట్లను సమీకరిం చగల శక్తి ఉందని తెలిపారు. మల్కాజ్గిరి లోకసభ నియోజకవ ర్గంలో దాదావు రెండు లక్షల వడ్డెర సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఉన్నారని, కార్మికవర్గం నుండి కూడా అధిక ఓటర్లు ఉన్నారని, స్వతగా కార్మిక నేతను, వడ్డెర సామాజికవర్గానికి చెందిన తనకు మల్కాజ్గిరి లోకసభ నియోజకవర్గం నుండి పోటికై కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయిస్తే తప్పకుండ విజయం దక్కుతుందని గుంజ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్ర మంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. రేణుక, అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు జి.వి. నారాయణ, నాయ కులూ బాలరాజ్ గౌడ్, శామ్యూల్ లు పాల్గొన్నారు.

# సత్య హరిశ్చంద్ర పద్య నాటక ప్రదర్శన



ముషీరాబాద్/ రవీంద్ర భారతి మేజర్ న్యూస్ – తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సౌజన్యం తో హితైషి ఫౌండేషన్ ఫర్ థియేటర్ ఆర్ట్స్ హైదరాబాద్ –సంస్థ వార్షికోత్సవ వేడుకలు 3.2.2024, శనివారం భారత్ వికాస్ పరిషత్, కుకట్పల్లి నందు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ సత్య హరిశ్చంద్ర పౌరాణిక పద్యానాటకం ప్రదర్శింపబడింది. నైవేలి వెంకట కృష్ణ,సాయిలక్ష్మి చాగంటి, జి. మనిపాల్ రెడ్డి అద్భుత నటనను ప్రదర్శించి ప్రేక్షకులను సమ్మోహనపరిచారు. ఇతర ముఖ్యభూమికలను దాసరి జయరాం, నాగరాజు, మాస్టర్ హృషికేష్ మొదలైన కళాకారులు పోషించారు. ఈ నాటకానికి సంగీతం డా. నామా చంద్రబాబు నాయుడు అందించగా, డోలక్ పై బ్రహ్మం, సహకారాన్నం దించారు. ఆహార్యం. బి. పరమేశ్వర్ సమాకుర్చగా, రంగాలంకరణ, రంగోద్దీపన రఘు అందించారు.అధిక సంఖ్యలో ఆహుతులు హాజరై కార్యక్రమం జయప్రదం చేసారు

# ఓయూ వైస్ ఛాన్సలర్గా మాదిగ జాతి బిడ్డలకు అవకాశం కల్పించాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణలోని 12 యూనివర్సిటీలకు నియమించే వైస్ ఛాన్సులర్లలో ఉస్మానియా వైస్ ఛాన్సలర్ గా మాదిగ బిడ్డకే అవకాశం కల్పించాలని బంధు సొసైటీ , హైదరాబాద్ సంస్థ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్లోని ప్రెస్ క్లబ్ లో వారు నిర్వహించిన విలేకరుల సమావేశంలో సొసైటీ ప్రతినిధులతో కలిసి ప్రెసిడెంట్ పి వీరస్వామి, ఓయూ విఆర్ఎస్ ప్రొఫెసర్, డాక్టర్ గాలి వినోద్ కుమార్, డాక్టర్, వి . నతానివేలు మాట్లాడారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలకు ప్రభుత్వం చేపట్టిన వైస్ ఛాన్సులర్లు నియామకంలో జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ వర్గాల విద్యావంతులకు అధిక అవకాశం కల్పించాలని అన్నారు. 12 యూనివర్సిటీలలో రెండు యూనివర్సిటీలకు ఎస్సీ, ఎస్టీ వర్గాల బిడ్డలను వైస్ ఛాన్సర్గా నియమించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్నత విద్యార్హతలు కలిగిన మాదిగలు తీవ్ర అణిచివేతకు గురి అయ్యారని వెల్లడించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యావరంగంలో జోక్యం కల్పించుకొని వ్యవస్థలను భ్రష్టు పట్టించిందని ఆవేదన చెందారు. తమ రాష్ట్ర మంత్రివర్గంలో సైతం మాదిగలకు స్థానం కల్పించినందున , గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపిం చారన్నారు. విసీల నియామకాల లో ఎస్సీ వర్గాలు లేకుంటే విప్లవం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యూనివర్సిటీల పాలనలో ముఖ్యపాత్ర వహించే విసి, రిజిస్ట్రార్ ,ప్రిన్సిపాల్ పదవులను మాదిగలు ఇంతవరకు నిర్వహించలేదని పేర్కొన్నారు. ఓయూలో ఎస్సీ ,ఎస్టీ సెల్ డైరెక్టర్ ఉన్న అధికారాలు మాత్రం లేవని చెప్పారు. విసీల నియామకాల్లో మాదిగలకు అన్యాయం జరిగితే కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకోనున్నదని అన్నారు. పార్లమె ంటు ఎన్నికలలో మాదిగల ఓట్లను ఆకర్షించా లనుకుంటే వారి జనాభా ప్రకారం అవకాశాలు కల్పించాలని బంధు సొసైటీ నాయకులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సోషల్ జస్టిస్ ఫోరం అధ్యక్షులు గ్యార శ్రీనివాస్, వశపాక నరసింహ, పల్లపాటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మోగా ఆరోగ్య శిబిరంను ప్రారంభించిన కార్పొరేటర్



నాచారం, మేజర్న్యూస్ : ఉచిత మోగా ఆరోగ్య శిబిరంను ప్రారంభించిన కార్పొరేటర్. నాచారం డివిజన్ పరిధిలోని హెచ్ఎంటినగర్ కమ్యూనిటీహాల్లో డాక్టర్ గుణాస్ డయాగ్నస్టిక్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మోగా ఆరోగ్య శిబిరంను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ప్రారంభించారు. ఉచిత ఆరోగ్య శబిరంలో 250 మంది వైద్యసేవలను వినియోగించుకున్నారని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుణ భగవంత్రెడ్డి తెలిపారు. సంస్థ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ నందకిషోర్, డాక్టర్ ప్రవీన్కుమార్, డాక్టర్లు వికాస్, భార్గవి, కావ్య, గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిజెన్ శేఖర్, హెచ్ఎంటినగర్ వెల్ఫేర్ అసోషియోషన్ సభ్యులు కోటేశ్వర్రావు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధికి నిధులను కోరుతూ కార్పొరేటర్ను కలిసిన సంక్షేమ సంఘం నాయకులు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: అగ్రికల్చర్ కాలనీలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ తెలిపారు. కాలనీ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ అగ్రికల్చర్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు ఆదివారం కార్పొరేటర్ భాను సుజాత నాయకులు కలిసారు. డివిజన్ పరిధిలోని అతిపెద్ద కాలనీ అయిన అగ్రికల్చర్ కాలనీలో రోడ్ల నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. రెండు విడతలుగా రోడ్డు నిర్మాణాలకు మంజూరు చేయిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కాలనీలో పాదయాత్ర నిర్వహించి సమస్యలను స్వయంగా తెలుసుకొని పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, కోశాధికారి జితేందర్ రెడ్డి నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.


## 2024 డెస్క్ క్యాలెండర్ కోసం మౌత్ అండ్ ఫుట్ పెయింటింగ్ ఆర్టిస్ట్ అసోసియేషన్తో లీలా ప్యాలెస్లు, హెూటల్లు, రిసార్ట్స్ భాగస్వాములుగా లగ్జరీ కలయిక



హైదరాబాద్: మేజర్ న్యూస్: లీలా ప్యాలెస్లు, హోటళ్లు, రిసార్ట్లు 2024 కోసం డెస్క్ క్యాలెండర్ను ఆవిష్కరించాయి, ఇది కళను సృష్టించే వికలాంగ కళాకారుల అంతర్జాతీయ రిజిస్టర్డ్ సొసైటీ అయిన మౌత్ అండ్ ఫుట్ పెయింటింగ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ప్రత్యేక భాగస్వామ్యంతో రూపొందించబడింది. వారి నోరు లేదా పాదం.'కమింగ్ టుగెదర్ టు డూ డూ గుడ్ ఎట్ ది లీలా' అనే థీమ్తో రూపొందించబడిన ఈ క్యాలెండర్, లీలా ప్యాలెస్, హోటల్స్ అండ్ రిసార్ట్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మిస్టర్ అనురాగ్ భట్నాగర్ ఈ అద్భుతమైన అసోసియేషన్ గురించి మాట్లాడుతూ, లగ్జరీ గురించిన అవగాహన కాలక్రమేణా కేవలం మెటీరియల్ ఫోకస్ కాకుండా మరింత సుసంపన్నంగా మారింది. నిజమైన భారతీయ లగ్జరీ బ్రాండ్గా , లీలా వద్ద మేము ఈ మార్పును మరియు మన చుట్టూ ఉన్న కమ్యూనిటీలపై చూపుతున్న తీవ్ర ప్రభావాన్ని గుర్తించాము. మా వార్షిక క్యాలెండర్ రూపకల్పనలో సృజనాత్మక సహకారం అందించినందుకు మౌత్, ఫుట్ పెయింటింగ్ కళాకారులకు మేము కృతజ్ఞతలు. ఈ వికలాంగ కళాకారులచే రూపొందించబడిన కళ. మా అనుబంధం కోసం వివిధ ప్రయత్నాల ద్వారా వారి కళాకారులకు మద్దతు ఇవ్వడానికి మేము ఎదురుచూస్తున్నాము. మిస్టర్ బాబీ థామస్, కంట్రీ హెడ్, మౌత్ అండ్ ఫుట్ పెయింటింగ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, ఇండియా, ది లీలా ప్యాలెస్లు, హోటల్స్, రిసార్ట్స్తో వారి వార్షిక డెస్క్ క్యాలెండర్ల కోసం భాగస్వామ్యం కలిగి ఉన్నందుకు మేము సంతోషిస్తున్నాము. మా కళాకారులకు వేదికను అందించినందుకు వారికి ధన్యవాదాలు వారి ప్రతిభను ప్రదర్శించండి. మా కళాకారుల పని ది లీలా స్పేస్లో భాగం కావడం మాకు గర్వకారణం.

# ఇండియా ఎంమ్ఎస్ దినోత్సవం





హైదరాబాద్, మేజర్‌న్యూస్ : అన్బ్రేకబుల్ స్పిరిట్–నావిగేటింగ్ లైఫ్ విత్ పేరుతో పుస్తకం ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆవిష్కరించబడింది ఇది నాన్ ఎంమ్ఎస్ ప్రొఫెషనల్ శ్రీమతి ఫరీదా రాజ్ ద్వారా రచించబడిన భారతదేశంలోని మొట్టమొదటి పుస్తకం –మల్టిపుల్ స్క్లెరోసిస్ రోగులను ఇకపై అలా పిలవాల్సిన అవసరం లేదు, నేను ఎంమ్ఎస్ పేషెంట్స్ని మోస్ట్ స్పెషల్ పేషెంట్స్ అని పిలుస్తాను, ప్రస్తుతం అపోలో హాస్పిటల్స్లో పనిచేస్తున్న ప్రఖ్యాత న్యూరాలజిస్ట్ డాక్టర్ సుధీర్ కుమార్,మీనా గుప్తా రోగులు బీమా పరిధిలోకి తీసుకొనిరావాలని ప్రభుత్వాన్ని రావాలని కోరుకున్నారు. ఈ సంవత్సరం డే యొక్క థీమ్ అని ఆమె చెప్పారు.హైదరాబాద్, ఫిబ్రవరి 04, 2024..... ఆదివారం బేగంపేటలోని హోటల్ వివంతలో ఇండియా ఎంఎస్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా అన్బ్రేకబుల్ స్పిరిట్ నావిగేటింగ్ లైఫ్ విత్ ఎంమ్ఎస్ అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఇది నాన్– ప్రొఫెషనల్ శ్రీమతి ఫరీదా రాజ్ రచించిన భారతదేశం లోనే మొట్టమొదటి పుస్తకం ఈ పుస్తకాన్ని 500 మందికి పైగా అతిథుల సమక్షంలో మాజీ్రా శ్రీ దుర్గా ప్రసాద్ మరియు నిజాంల అసఫ్ జాహీ రాజవంశం యొక్క 9వ అధిపతి , రౌనక్ యార్ ఖాన్, మల్టిపుల్ స్క్లెరోసిస్ సొసైటీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకురాలు మరియు చైర్పర్సన్ శ్రీమతి మీనా గుప్తా, డాక్టర్ సుధీర్ కుమార్, అపోలో హాస్పిటల్స్ నుండి న్యూరాలజిస్ట్ లాంఛనంగా ఆవిష్కరించారు.సరైన రోగనిర్ధారణ, సకాలంలో చికిత్స, సంరక్షణ మరియు మద్దతుతో చాలా మంది వ్యక్తులు సుదీర్ఘమైన, చురుకైన మరియు ఆరోగ్యకరమైన జీవితాలను గడపవచ్చని ప్రజలకు తెలియజేయడం రచయిత చెప్పిన పుస్తకం యొక్క లక్ష్యం . ఇది వ్యాధి గురించి అవగాహన కల్పించాలనే ఏకైక లక్ష్యంతో ఒక సామాన్యుని ప్రయోజనం కోసం సులభంగా చదవగలిగే మరియు అనుసరించే ఆకృాఎతిలో వ్రాసిన ఆంగ్లంలో పుస్తకం. దీని ధర రూ. 249/– మరియు అమెజాన్లో ఆన్లైన్లో అందుబాటులో ఉంది. మల్టిపుల్ స్క్లెరోసిస్ ఎంమ్ఎస్‌తో బాధపడుతున్న వ్యక్తులను ఎదుర్కొన్నప్పుడు ఫరీదా రాజ్ ప్రయాణం ఊహించని మలుపు తిరిగింది. ఈ ఎన్కౌంటర్ అంతగా తెలియని ఈ వ్యాధిపై వెలుగు నింపాలనే ఆమె అభిరుచిని పెంచింది. అన్బ్రేకబుల్ స్పిరిట్: నావిగేటింగ్ లైఫ్ విత్ ఎంఎస్, అనే పుస్తకం, పరిస్థితి వల్ల ప్రభావితమైన వారి జీవితాలను అర్థం చేసుకోవడానికి నిదర్శనంగా నిలుస్తుంది.ఈ పుస్తకం పాఠకులను మల్టిపుల్ స్క్లెరోసిస్తో జీవించే ప్రపంచంలోకి అంతర్దృాఎష్టితో కూడిన ప్రయాణాన్ని ఆహ్వానిస్తుంది. ఇది యొక్క చిక్కులను, దాని ప్రాథమిక అంశాల నుండి వివిధ జీవిత దశలు మరియు సంబంధాలపై దాని తీవ్ర ప్రభావాల వరకు పరిశోధిస్తుంది. యొక్క ప్రాథమిక అంశాలు, యువతపై దాని ప్రభావం, సంబంధాలు, పేరెంట్హుడ్ మరియు భయాలను ఎదుర్కోవడంలో సవాళ్లను అన్వేషించే అధ్యాయాలతో, ఈ పుస్తకం యొక్క భౌతిక, భావోద్వేగ మరియు మానసిక కోణాలపై సమగ్ర దృాఎక్పథాన్ని అందిస్తుంది.హృాఎదయపూర్వక కథనాలు మరియు వ్యక్తిగత అనుభవాల ద్వారా, రచయిత తో నివసిస్తున్న వారు ఎదుర్కొనే పోరాటాలు మరియు విజయాలపై వెలుగునిచ్చారు, అలాగే ఈ ప్రయాణంలో సంరక్షకుల కీలక పాత్ర. పాఠకులు ప్రతి పేజీని తిప్పినప్పుడు, వారు విలువైన అంతర్దృాఎష్టులు, ఆచరణాత్మక సలహాలు మరియు యొక్క సవాళ్లను నావిగేట్ చేయడానికి వ్యక్తులను శక్తివంతం చేసే సంఘం యొక్క భావాన్ని వెలికితీస్తారు. పుస్తకం అవగాహనను పెంపొందించడమే కాకుండా, పరిస్థితి యొక్క పరిమితులకు మించి విస్తరించే సహాయక మరియు సానుభూతిగల నెట్వర్క్ను నిర్మించడంలో మార్గదర్శకత్వాన్ని కూడా అందిస్తుంది. అన్బ్రేకబుల్ స్పిరిట్ అనేది ఉన్న వ్యక్తులకు, వారి ప్రియమైనవారికి మరియు ప్రతికూల పరిస్థితులలో మానవ ఆత్మ యొక్క స్థితిస్థాపకత గురించి లోతైన అవగాహనను కోరుకునే ఎవరికైనా ఒక ఆశాజ్యోతిగా నిలుస్తుంది. ఇది జ్ఞానం, కరుణ మరియు ఐక్యత యొక్క శక్తికి నిదర్శనం. సంక్లిష్టమైన పరిస్థితి ద్వారా ఎదురయ్యే సవాళ్లను అధిగమించడం, చివరికి ధనిక, మరింత అనుసం, దానిత జీవితం వైపు మార్గాన్ని ప్రకాశిస్తుంది. ఫరీదా, రచయిత్ర అనేక కోణాలు కలిగిన మహిళ. ఆమె నిశ్శబ్దంగా సమాజం కోసం చాలా ప్రభావవంతమైన పని చేసింది. ఫరీదా మల్టిపుల్ స్క్లెరోసిస్ సొసైటీ ఆఫ్ ఇండియా–హైదరాబాద్ చాప్టర్ ఎంమ్ఎస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్గా పనిచేస్తున్నారు. ఈ లాభాపేక్ష లేని సంస్థ మల్టిపుల్ స్క్లెరోసిస్ బారిన పడిన వ్యక్తుల సంక్షేమం కోసం పనిచేస్తుంది మరియు (మల్టిపుల్ స్క్లెరోసిస్ ఇంటర్నేషనల్ ఫెడరేషన్)తో అనుబంధంగా ఉంది.మల్టిపుల్ స్క్లెరోసిస్ ఎంమ్ఎస్ అనేది కేంద్ర నాడీ వ్యవస్థ ని ప్రభావితం చేసే దీర్ఘకాలిక నాడీ సంబంధిత రుగ్మత. ఇది చాలా కుటుంబాల జీవితాల్లో విధ్వంసం సృాఎష్టిస్తున్న ఒక సంభావ్య వికలాంగ వ్యాధి అని పుస్తకావిష్కరణకు ముందు ఏర్పాటు చేసిన చర్చా కార్యక్రమంలో డాక్టర్ సుధీర్ పాల్గొన్నారు. ఈ ప్యానెల్ చర్చను ఫస్ట్ క్లాస్ క్రికెటర్ మరియు మాజీ రంజీ క్రికెట్ ప్లేయర్ హరి మోహన్ మోడరేట్ చేశారు. –మల్టిపుల్ స్క్లెరోసిస్ రోగులను ఇకపై అలా పిలవాల్సిన అవసరం లేదు, నేను పేషెంట్లను చాలా స్పెషల్ పేషెంట్స్ అని పిలుస్తాను అని అపోలో హాస్పిటల్స్లో ప్రస్తుతం పనిచేస్తున్న ప్రఖ్యాత న్యూరాలజిస్ట్ డాక్టర్ సుధీర్ కుమార్ చెప్పారు. పుస్తకం గురించి డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ, ఈ పుస్తకంలో చాలా మంది వైద్యులకు తెలియని లేదా ఏ నాడీ సంబంధిత పుస్తకాలు మాట్లాడని చాలా విషయాలు ఉన్నాయి. చికిత్స మందులకు మించినది. చికిత్సకు మించిన విషయాలు ఈ పుస్తకంలో ఉన్నాయని ఆయన చెప్పారు.మీనా గుప్తా మాట్లాడుతూ రోగులు బీమా పరిధిలోకి రారు. ప్రభుత్వం ఈ విషయం లో చొరవ తీసుకోవాలని అన్నారు. కాబట్టి ఈ సంవత్సరం డే యొక్క థీమ్ . ఎంఎస్ రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం నుంచి వికలాంగుల సర్టిఫికెట్లు పొందేందుకు సహకరించాలని ఆమె కోరారు.

## 49వ జాతీయ నేషనల్ జూనియర్ కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలు



దుండిగల్ మేజర్ న్యూస్ : అమాటేర్ కబడ్డీ ఫెడరేషన్ అఫ్ ఇండియా (ఏకెఎఫ్ఐ) వారి అధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాచుపల్లిలో నిర్వహిస్తున్న 49వ జాతీయ నేషనల్ జూనియర్ కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలకు మాజీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆహ్వానం మేరకు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తో కలిసి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొని క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ఎంతో నైపుణ్యం ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితులు అనుకూలించక అక్కడితోనే ఆగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదరికంలో మగ్గుతున్న క్రీడాకారులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. క్రీడాకారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని కోరారు.




## కనువిందు



నక్లెస్‌రోడ్ పీపుల్స్‌ప్లాజాలో 15 వ గ్రాండ్ నర్సరీమేళలో కనువిందు చేస్తున్న పూల కనువిందు–ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## ప్రజా శ్రేయస్సుకై ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

### డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా శ్రేయస్సుకై ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయ మని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే కాంక్ష చాలా గొప్పదని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ 14వ డివిజన్ లో వాసిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్, లైఫ్ లైన్ ఫౌండేషన్ ఆర్గనైజింగ్ విత్ సపోర్ట్ ఆఫ్ విజ్ఞాన్ స్కూల్స్ వారి ఆధ్వర్యంలో నిజాంపేట్ విజ్ఞాన్ స్కూల్ లో మెగా హెల్త్ క్యాంప్, బ్లడ్ డొనేషన్ క్యాంప్స్ సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ రాజేశ్వరి చౌదరి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ఈ క్యాంపులో బీపీ, షుగర్, ఈసీజీ, టుడి ఈకో, కంటి పరీక్షలు, క్యాల్షియం టెస్ట్, దంత పరీక్షలు, పలు రకాలైన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు .ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరచుకోగలరని తెలిపారు. అలాగే ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహిస్తున్న వాసిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్, లైఫ్ లైన్ ఫౌండేషన్, విజ్ఞాన్ స్కూల్స్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డాక్టర్ వాసిరెడ్డి, లైఫ్ లైన్ ఫౌండేషన్ సభ్యులు రామ రావు, డాక్టర్ స్వాన్ ప్లాస్టిక్ సర్జన్, తదితరులు పాల్గొన్నారు.

## మోదుగ పూలు



సికింద్రాబాద్ కుమ్మరిబస్తీలో మోదుగపూల సోయగం... –ముషరాబాద్ మేజర్‌న్యూస్

## కూచారం నేచర్ ఐకాన్ యువత

# గ్రామంలో 300వారాల స్వచ్ఛభారత్

### ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి




తూప్రాన్ మేజర్ న్యూస్ : కూచారం గ్రామంలో ఆదివారం దాతల సహకారంతో ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన సిమెంట్ కుర్చీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటి సభా స్థలికి చేరుకున్నారు. ముందుగా పిల్లలు వందేమాతరం గేయం ఆలపించారు. తరువాత ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేచర్ ఐకాన్ యూత్ ప్రెసిడెంట్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ,సమాజ అభివృద్ధి కై నేచర్ ఐకాన్ స్వచ్ఛంద సంస్థను స్థాపించి మేమంతా ఐక్యంగా ఉంటూ, సవాళ్ళను అధిగమిస్తూ ఈరోజు 300 వారాల స్వచ్ఛ భారత్ మైలు రాయిని చేరుకున్నామని, ఈ ప్రయాణంలో మాకు అండగా నిలబడిన కూచారం గ్రామస్తులు,దాతలు, ప్రజా ప్రతినిధులు,అధికారు. అదే విధంగా గ్రామంలో నూతన గ్రంధాలయ భవనానికి, హరిత వనం పార్కుకి,సోలార్ లైట్లకు నిధులు విడుదల చేయాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సా రెడ్డి మాట్లాడుతూ నేచర్ ఐకాన్ యువత చేస్తున్న సేవా,స్వచ్ఛంద కార్యక్రమాలు అభినందనీయమని, ఇతర గ్రామాల యువత వీరి నుండి స్ఫూర్తి పొందాలని అన్నారు..అలాగే నేచర్ ఐకాన్ యువత గ్రామ అభివృద్ధికై కోరిన అన్నిటినీ నెరవేరుస్తానని, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మనోరహాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, తూప్రాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ గుప్తా, నాగులపల్లి సర్పంచ్ భగవాన్ రెడ్డి, అబ్బూరి బాలేష్, నాగరాజు గౌడ్, నాగులపల్లి సిద్ధిరాంరెడ్డి యాదగిరి, కూచారం నరసింహ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అపరిచితుల కదలికల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### – హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్

హుస్నాబాద్ సూర్య మేజర్ :హుస్నాబాద్ సర్కిల్ పరిధిలోని హుస్నాబాద్ ,కోహెడ మరియు అక్కన్నపేట్ మండలాలలోని ప్రజలు అపరిచిత వ్యక్తుల కదలికల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిఐ కిరణ్ సూచించారు.ఎవరైనా అపరిచితులు,అనుమానాస్పదంగా కనపడితే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.దొంగతనాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ,ముఖ్యంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచామని ,అనుమానితులను అధునిక టెక్నాలజీ పాపిలాన్ సాఫ్ట్వేర్ సహాయంతో తనిఖీ చేస్తున్నామని ,పగలు రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ విస్తృతం చేసినట్లు తెలిపారు.ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలిపారు.

## గుండె జబ్బులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### : జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : మానవ జీవితంలో బతకాలంటే జీవన చేయి మార్చుకోక తప్పదు. కారణం మనం తినే ఆహారంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. అవి తప్పకుండా పాటిస్తే ఏ రోగాలు కూడా దరి చేరవు. శరీరంలో ముఖ్య అవయం గుండె గుండె జబ్బులు రాకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు అవగాహన పెంచుకోవాలని ఎస్పి రుపేష్ సూచించారు. సంగారెడ్డిలోని జడ్పీ పాత సమావేశ మందిరంలో హోప్ న్యూరో ఆసుపత్రి ఆధ్వర్యంలో అదివారం సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా చాలామందికి గుండె జబ్బులు వస్తున్నాయని చెప్పారు. గుండె జబ్బులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్ ఉషా కిరణ్ వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణమూర్తి న్యూరో సర్జన్ సీఈవో శంకర్ డాక్టర్ శ్రీనివాస్ పాండు రాథోడ్ హోప్ న్యూరో హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అపరిచితుల కదలికల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### – హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్



హుస్నాబాద్ సూర్య మేజర్ :హుస్నాబాద్ సర్కిల్ పరిధిలోని హుస్నాబాద్ ,కోహెడ మరియు అక్కన్నపేట్ మండలాలలోని ప్రజలు అపరిచిత వ్యక్తుల కదలికల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిఐ కిరణ్ సూచించారు.ఎవరైనా అపరిచితులు,అనుమానాస్పదంగా కనపడితే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.దొంగతనాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ,ముఖ్యంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచామని ,అనుమానితులను ఆధునిక టెక్నాలజీ పాపిలాన్ సాఫ్ట్వేర్ సహాయంతో తనిఖీ చేస్తున్నామని ,పగలు మరియు రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ విస్తృతం చేసినట్లు తెలిపారు.ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలిపారు.

# మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం

### –పాల్గొన్న సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మెజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ కార్యకర్తల వృస్తుత స్థాయి సమావేశం మెదక్ పార్లమెంట్ కన్వీనర్ కోవూరి సంగమేశ్వర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి గారు ఈకార్యక్రమంలో ముఖ్య అతిధి సిర్పూర్ కాగస్ నగర్ ఎమ్ ల్ ఏ శ్రీ హరిష్ బాబు గారు. మరియు మాజీ శాసనసభ్యులు ఎమ్ రఘునంద్ రావు గారు. మాజీ శాసనసభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ గారు. మరియు మెదక్ జిల్లా అధ్యక్షులు మరియు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మరియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మరియు పార్లమెంట్ స్థాయి నాయకులు మరియు నియోజకవర్గం స్థాయి నాయకులు మరియు మండల స్థాయి నాయకులు శక్తి కేంద్ర స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ పాలకవర్గా నీకి సన్మాన సభ



మర్కుక్ మేజర్ న్యూస్: మండలంలోని నరసన్నపేట గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని తాజా మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి మర్కుక్ జెడ్పిటిసి ఏంబరి మంగమ్మ రామచంద్రం ల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సేవలో ఉన్న సంతృప్తి మరెక్కడా దొరకదని దానిని నరసన్నపేట పాలకవర్గం ఎప్పుడు గ్రామ అభివృద్ధికి మునుముందు కూడా వారి సహాయ సహకారాలు ఉంటాయని .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన మహోత్సవంను ఉద్దేశించి అన్నారు పదవి సమయం అయిపోవడం మాకు తీవ్ర బావోద్వేగం కలిగించిందని భవిష్యత్ లో కూడా పదవి ఉన్నా లేకపోయినా కూడా ప్రజా సేవయే లక్ష్యంగా పని చేస్తామని గ్రామ సమగ్రాభివృద్ధికి సహకరిస్తామని గౌరవ వార్డు సభ్యులు ప్రత్యేకంగా గ్రామ పుర ప్రముఖులు గ్రామ ప్రజలకు ఎప్పుడు ఋణపడి ఉంటామని మీ ఆదరణ ఎప్పటికి మరువలేమని పంచాయతీ కార్యదర్శి మొదలుకొని మండల జిల్లా అధికారులు అందరికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి టి నాగేందర్ రెడ్డి మర్కుకు మండల వైస్ ఎంపీపీ మంద బాల్రెడ్డి వాడు మెంబర్లు కో ఆప్షన్ సభ్యులు నరసన్నపేట గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు సమాచారం ఇవ్వకుండా షెడ్లు, పాకల తొలగింపు

### –అధికారుల తీరుపై బాధితుల అవేదన



బెజ్జంకి,సూర్యన్యూస్: గత 30 ఎండ్లుగా నిర్మించుకున్న పశువుల,గొర్రెల పాకలను,వృద్ధులు నిర్మించుకున్న రెకుల షెడ్లను మండల అధికార యంత్రాంగం ముందస్తు సమాచారమివ్వకుండా తొలగించారని.. పరిహారమందజేసి మాకు న్యాయం చేయాలని గూడెం గ్రామంలోని బాధితులు అదివారం అవేదన వ్యక్తం చేశారు.

శనివారం మధ్యాహ్న సమయంలో గూడెం గ్రామ శివారులోని 321 సర్వే నంబర్ యందు నిర్మాణాలను అధికార యంత్రాంగం తొలగించడం దుశ్చర్యేనని.. ప్రభుత్వ అభివృద్ధి పనులకు మేము అటంకం కాదని.అధికారులు తొలగించిన పశువుల, గొర్రెల పాకలు, వృద్ధుల నివాసాలకు నష్టపరిహారమందజేసి బాధితులను అదుకోవాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు బాధితులు విజ్ఞప్తి చేశారు.